జనసందోహంగా మారిన ఇడుపులపాయ

వేంపల్లె : రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు, వైఎస్సార్ అభిమానులు ఇడుపులపాయకు తరలివచ్చారు. మంగళవారం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయ జన సందోహంగా మారింది. సోమవారం రాత్రికే బస్సుల్లో ఇడుపులపాయకు చేరుకుని వైఎస్సార్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉచిత విద్యుత్, వైఎస్సార్ ఉచిత ఇల్లు, తదితర ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందన్నారు.

ప్రజా సేవకుడు వైఎస్సార్



ప్రజా సేవకుడు అంటే వైఎస్సారే గుర్తుకు వస్తారు. ఆయనను తలుచుకోగానే మనందరి కన్నీళ్ల సుడులు తిరుగుతాయి. ప్రతి పేదోడికి జబ్బు చేస్తే డబ్బు లేకుండా వైద్యం చేశారు. ఆరోగ్యశ్రీతో కోట్ల మందికి ఆయుష్షు పోశారు. అవ్వ తాతలకు పింఛన్‌ను అందించారు.

- వరుదు కళ్యాణి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు

రైతాంగానికి ఉచిత కరెంటు ఇచ్చారు



వైఎస్సార్ రైతాంగానికి ఉచిత కరెంటు ఇచ్చారు. ఆయనను జీవితంలో ఎన్నడూ మరిచిపోలేం. ప్రతి ఏడాది వైఎస్సార్ వర్ధంతికి ఇడుపులపాయకు వస్తాను. ఆయన ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. నేను పదేళ్లుగా ఇక్కడికి వస్తున్నాను. వైఎస్సార్ ప్రవేశపెట్టిన పథకాలతో ఎంతో లబ్ధి చేకూరింది.

- ఎ.విమల, గోపిశెట్టిపల్లె, చిత్తూరు జిల్లా

వైఎస్సార్‌ను ఎన్నడూ మరవలేం



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఎన్నడూ మరువలేం. ఆయన ప్రతి పేదవాడిని దృష్టిలో పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. అంతేకాకుండా విద్య, వైద్యం అందరికీ అందుబాటులో ఉండే విధంగా తీసుకొచ్చారు. ఆయన మరణాన్ని ఎవరు జీర్ణించుకోలేరు. కావున ప్రతి ఏడాది ఆయన వర్ధంతి రోజున ఇడుపులపాయకు వస్తున్నాం.

- ఎన్. మారుతమ్మ, కాపూరు, పల్నాడు జిల్లా

సామాన్యునికి సొంత ఇంటి కల సాకారం



జీవితకాలం కష్టపడిన పేదోడికి సొంతింటి కల నెరవేరని దుస్థితిలో వైఎస్సార్ సామాన్యునికి సొంత ఇంటి కల నెరవేర్చారు. రైతులకు 9 గంటల ఉచిత కరెంటు అందించారు. మహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇచ్చారు. పనిలేని ప్రతి కూలికి ఉపాధి హామీ పథకం ద్వారా పనిని కల్పించారు. భౌతికంగా ఆయన దూరమైనా ప్రతి గుండెలోనూ కొలువై ఉన్నాడు.

- కె.విజయమ్మ, బసికాపురం, పల్నాడు జిల్లా

16 ఏళ్లయినా మరిచిపోలేకున్నాం



దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ మరణించి 16 ఏళ్లయినా మరచిపోలేకున్నాం. ఆయన వర్ధంతి రోజున ప్రతి ఏడాది ఇడుపులపాయకు వచ్చి సమాధి వద్ద నివాళులర్పిస్తున్నాం. ఆయనను స్మరించుకుంటూ ఇలాంటి పాలన చేసిన వ్యక్తి ఎక్కడా లేడని అనుకుంటుంటాం.

- టి.పరదేశి రాజు, కార్వేటి నగరం, చిత్తూరు జిల్లా

ఉన్నత చదువులకు ఆసరా



ఒకప్పుడు ఉన్నత చదువులు చదవాలంటే ధనిక వర్గాల ప్రజలు మాత్రమే చదివేవారు. అలాంటి విద్యను ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంతో పేదోడి హక్కుగా మార్చారు.

- కుమారి, ముత్తనపల్లి, పల్నాడు జిల్లా

వైఎస్సార్‌కు ఘన నివాళి



పులివెందులలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, తదితరులు

పులివెందుల టౌన్ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 16వ వర్ధంతి వేడుకలను పులివెందుల ఘనంగా నిర్వహించారు. మంగళవారం భాకరాపురంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధరరెడ్డిలు ప్రారంభించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. మెగా రక్తదాన శిబిరంలో సుమారు 280 మంది రక్తదానం చేశారు. వైఎస్సార్ చేసిన సేవలను, అభి వృద్ధిని వారు కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, వైఎస్సార్‌సీపీ పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కౌన్సిలర్ కోడి రమణ, కో ఆప్షన్ చంద్రమౌళి, ఎస్సీ నాయకులు కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి, సూరి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, వైఎస్సార్‌సీపీ నూర్‌బాషా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రసూల్, ఆలయ చైర్మన్ నాగేంద్ర ప్రసాద్, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, మాజీ అధ్యక్షుడు సోపాలవీరా, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : ఇనగలూరు బస్టాప్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, సర్పంచ్ గంగయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి, మండల పరిశీలకుడు రామమునిరెడ్డి, మాజీ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి శ్రీనివాసులరెడ్డి, జేసీసీ కన్వీనర్ రజినికాంత్ రెడ్డి, ఎంపీటీసీ జయశంకర్, కో ఆప్షన్ ప్రకాష్‌రావు, సర్పంచ్‌లు రామసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : స్థానిక బస్టాండు వద్ద వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మరకా శివకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా వెంకటనారాయణ, రాఘవరెడ్డి, బాబురెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకటశివారెడ్డి, మండల ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణయ్య, వెంకటరామిరెడ్డి, మదార్‌వల్లి, సాంబశివారెడ్డి, మున్నీర్, ఆంజనేయులు, మధుసూదన్‌రెడ్డి, బ్రహ్మంరెడ్డి, లక్ష్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : స్థానిక బస్టాండ్, గురజాల సర్కిల్, వైఎస్‌ఆర్ మెమోరియల్ పార్కు, కుమ్మరాంపల్లి కాలనీలోని వైఎస్‌ఆర్ విగ్రహాలకు వైఎస్‌ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించారు. అనంతరం వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు రాజగోపాల్‌రెడ్డి, అరవిందనాథ్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శివచంద్రారెడ్డి, జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి నీలవర్ధన్‌రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : స్థానిక గ్రంథాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి, అలాగే పెద్దకుడాల గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు అనిల్‌కుమార్ రెడ్డి, కృష్ణారెడ్డిలు నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ రైతు విభాగపు కన్వీనర్‌సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసులరెడ్డి, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండల వ్యాప్తంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులు మునీర్ బాషా, రవిశంకర్‌గౌడ్, సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు. కార్యక్రమంలో షాదీఖానా మాజీ చైర్మన్ షేక్షావలి, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కటిక చంద్రశేఖర్, రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి నిస్సార్ బాషా, దేవస్థాన మాజీ చైర్మన్ కురాకుల వెంకటేష్, సర్పంచ్ మునేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయం ఎదుట ఉన్న వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి నివాళులర్పించారు. సంబటూరు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఆ పార్టీ నా యకులు ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజొళ్ల శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవరెడ్డి, కొండారెడ్డి, గఫార్‌బాషా, సత్యంరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, రాజారెడ్డి, గండి భాస్కర్, దేవదానం, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని అనాథ బాలుర ఛాత్రాలయంలో విద్యార్థులకు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : స్థానిక మూలవంక సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి, సాక్షి సర్కిల్లోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. కమలాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గుత్తిరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ గూడా ప్రభాకర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీరామ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : స్థానిక మూడు రోడ్లలలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కార్యకర్తలతో కలసి మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి నివాళి అర్పించారు. కార్యక్రమంలో వీరపునాయునిపల్లె ఎంపీటీ రాఘవ యాదవ్, ఇందుకూరు ఎంపీటీసీ రమేష్‌రెడ్డి, ఇందుకూరు సర్పంచ్ వెంకటేష్, నాయకులు నాగిరెడ్డి, ప్రతాప్ యాదవ్, గంగిరెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ అధికారప్రతినిధి మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోరెడ్డిమహేశ్వరరెడ్డి, మైలవరం, పెద్దముడియం అధ్యక్షుడు మహేశ్వరరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, లక్షుమయ్య యాదవ్, వినయ్‌కుమార్‌రెడ్డి, ఎస్సీ నాయకులు మార్బల్‌శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాలర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఉప మండలాధ్యక్షుడు మల్లు వెంకటమోహన్‌రెడ్డి, పొన్న శ్రీను, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు జయరామకృష్ణారెడ్డి, పార్టీ మున్సిపల్ విభాగం రాష్ట్ర కార్యదర్శి మాడిశెట్టి శివ, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఓబుళరెడ్డి, సూర్యమోహన్‌రెడ్డి, పార్టీ క్రిస్టియన్ అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : స్థానికంగా ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి స్థానిక నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. అనంతరం ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. మండల కన్వీనర్ నవజ్యోత్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మండల సీనియర్ నాయకుడు నిరంజన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కోడూరు శివారెడ్డి, రాష్ట్ర యువజన జాయింట్ సెక్రటరీ హరి నారాయణరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాసులు, ఆకుల రవికుమార్, రాజశేఖర్‌రెడ్డి, శివరామిరెడ్డి, సూర్యమునిరెడ్డి, రమణ, వెంకట్, సుబ్రహ్మణ్యం, విజయ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమణారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య ఆధ్వర్యంలో విగ్రహానికి పాలాభిషేకం అనంతరం వైఎస్‌ఆర్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. కార్యక్రమంలో మాజీ సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, వైఎస్ ఆర్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

వల్లూరు(చెన్నూరు) : చెన్నూరులోని వైఎస్‌ఆర్ విగ్రహానికి పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైస్ ఎంపీపీ ఆర్ఎస్‌ఆర్, కొండపేట సర్పంచ్ తుంగా చంద్రయాదవ్, ఎంపీటీసీ నాగిరెడ్డి, రాచినాయపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, మండల యువజన విభాగం ఉపాధ్యక్షుడు పాతకుంట కార్తీక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సంబటూరులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి



వీఎన్‌పల్లెలో వైయస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి



పెండ్లిమర్రిలో వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ముద్దనూరు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు అందిస్తున్న పార్టీ నాయకులు



నల్లపురెడ్డిపల్లెలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు



తొండూరులో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ మండల నాయకులు



వేములలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ, తదితరులు



సింహాద్రిపురంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



లింగాల గ్రంథాలయ సమీపంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వేంపల్లెలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొండాపురంలో వైఎస్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



చెన్నూరులో వైఎస్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న వైఎస్‌ఆర్‌సీపీ శ్రేణులు



చింతకొమ్మదిన్నెలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు











● బ్రహ్మరథం

మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల పర్యటనలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. జననేతను చూసి ఆనంద పరవశులయ్యారు. - పులివెందుల



ఘనంగా శిలాఫలకం ఆవిష్కరణ



శిలాఫలకం ఆవిష్కరణలో భాగంగా అంబకపల్లె ప్రజలకు అభివాదం చేస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్

లింగాల : మండలంలోని అంబకపల్లెలో మంగళవారం మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గంగమ్మకుంట చెరువు వద్ద ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితో కలసి గంగమ్మ కుంట చెరువు వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గంగమ్మకుంట చెరువు నిర్మాణానికి ఎత్తిపోతల పథకం, పైపులైన్ ఏర్పాటు ఎంపీ ల్యాండ్స్ నిధులతో సుమారు రూ.5 కోట్లతో నిర్మించిన పైపులైన్ సంప్ నిర్మాణం, గంగమ్మ కుంట చెరువు మ్యాప్‌లను ఆయన పరిశీలించారు. అనంతరం గంగమ్మ కుంట చెరువులోని కృష్ణా జలాలకు ఆయన జలహారతులు ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముద్దిగారి బాబురెడ్డి, ఎంపీపీ అలవలపాటి రమాదేవి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు తేజేశ్వరరెడ్డి, వెంగల్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి, బండి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీలు అమృత, మందుగుండు వెంకటశివ, మండల యూత్ కన్వీనర్ మనోహర్‌రెడ్డి, లింగాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల రైతు విభాగపు కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, మాజీ మండల కన్వీనగర్ పీవీ సుబ్బారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బాబు, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, గంగాధరరెడ్డి, నాగచంద్రారెడ్డి, పుల్లారెడ్డి, ఓంనాథరెడ్డి, నాగేంద్రనాథరెడ్డి, బాబా హుస్సేన్, రమణారెడ్డి, చలమారెడ్డి, గోపాల్‌రెడ్డి, గంగాధరరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, విద్యానందరెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

రైతులకు కూలీ ఖర్చులు కూడా రావడం లేదు



తాళ్లపల్లెలో ఉల్లి పంటను పరిశీలిస్తున్న మాజీ సీఎం వైఎస్ జగన్, తదితరులు

వేంపల్లె : చంద్రబాబు పాలనలో రైతులు పండించిన ఏ పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడంతో కూలీ ఖర్చులు కూడ రావడం లేదని కాబట్టి ప్రభుత్వమే రైతుల వద్ద నుంచి ఉల్లి కొనుగోలు చేయాలని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని రైతులు కోరారు.

మంగళవారం ఇడుపులపాయిలోని వైఎస్‌ఆర్ ఘాట్‌కు నివాళులర్పించి పులివెందులకు వెళ్తూ మార్గ మధ్యలోనైనా తాళ్లపల్లెలో బయపురెడ్డి, జయరామిరెడ్డి అనే రైతులు తమ పంట పొలాల్లో సాగు చేసిన ఉల్లి పంటను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిశీలించారు. పంటల సాగుపై రైతులతో మాట్లాడారు. చీనీ, అరటి, నిమ్మలతోపాటు ఆయా పంటలు సాగు చేసిన రైతులు అందరూ జగన్ రెడ్డి ముందు పంటలు సాగు చేసిన గిట్టుబాటు ధర లేక నష్టాలపాలవుతున్నట్లు రైతులు వాపోయారు. చీనీ, ఉల్లి పంటను మాజీ సీఎం జగన్‌కు చూపించారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో రైతులను ఆదుకోవడం జరిగిందని కూటమి ప్రభుత్వం పట్టించుకోలేదని జగన్ ఎదుట రైతులు తమ ఆవేదనను వెలిబుచ్చారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి



ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలి. ఇలాగే కొనసాగితే రైతులు సాగు చేయకుండా భూములను వదిలే పరిస్థితి ఉంది. కనీసం అరటిపంట ధర రూ.3వేలు కూడా పలకడం లేదు. వైఎస్‌ఆర్సీపీ ప్రభుత్వంలో రూ.30000 దాకా ఉండేది. రైతు భరోసా కేంద్రాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, రైతులకు అందించే ఉచిత విత్తనాలు అందకుండా పోయాయి. వచ్చిన వాటిని టీడీపీ నాయకులు పంచుకుంటున్నారు.

- కనసాని బయపురెడ్డి, రైతు, తాళ్లపల్లె

రైతులను గాలికి వదిలేశారు



కూటమి ప్రభుత్వంలో రైతులను గాలికి వదిలేశారు. రైతులకు ఉచిత పంటల బీమా అని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. బ్లాక్ మార్కెట్లను ప్రోత్సహించడం వల్లే రైతులకు యూరియా అందడం లేదు. చీని ధర టన్ను రూ.6 వేలు నుంచి రూ.10వేలు పలకడం దురదృష్టకరం. రైతులకు రెండేళ్లకు ఇవ్వాల్సిన పెట్టుబడి సాయం రూ.40 వేలు కాగా ఇప్పటివరకు అన్నదాత సుఖీభవ కింద రూ.5000 వేలు మాత్రమే ఇచ్చారు.

- కనసాని శేఖర్‌రెడ్డి, రైతు, తాళ్లపల్లె

లోకేష్ పర్యటనతో ఒరిగేదేముంది

- యువగళం పాదయాత్ర హామీలేమయ్యాయి?
- సూటిగా ప్రశ్నించిన వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి నరేన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్ చార్జ్ నరేన్ రామాంజులరెడ్డి

కమలాపురం : విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ జిల్లా పర్యటనతో ఒరిగేదేముందని, లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి సూటిగా ప్రశ్నించారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వ కాలంలో 25 శాతం కరిగిపోయిందని, ఈ 16 నెలల్లో జిల్లాకు ఒక్క కొత్త పరిశ్రమ అయినా తెచ్చారా? అని ప్రశ్నించారు. కొప్పర్తిలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జగనన్న శంకుస్థాపన చేసి పూర్తి చేసిన టెక్నో డోమ్, టెక్స్‌నో, ఈఎంసీలను నిసిగ్గుగా మంత్రి లోకేష్ నేడు ప్రారంభించడం గొప్పతనమా? అని ప్రశ్నించారు. కొప్పర్తిలో అంతా తామే చేసామని కూటమి నాయకులు రంగులు దిద్దుకోవడం సిగ్గుచేటన్నారు. గత పాలకులు కొప్పర్తిని విస్మరించారనడం బాధాకరం అన్నారు. 2006లో మహానేత వైఎస్సార్ జిల్లా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇండస్ట్రియల్ హబ్‌గా కొప్పర్తిని ఏర్పాటు చేశారన్నారు. ఆయన తర్వాత వచ్చిన కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు హాయంలో కొప్పర్తికి ఒక్క పరిశ్రమ రాలేదన్నారు. 2019 నుంచి 2024 వరకు జగనన్న కొప్పర్తికి అనేక పరిశ్రమలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఈ లోకేష్ బాబు ప్రారంభించే టెక్నో జోమ్, ఈఎంసీ, టెక్స్ నో అన్ని జగనన్న శంకు స్థాపన చేసినవేనన్నారు. రూ.145 కోట్లతో బ్రహ్మం సాగర్ నుంచి కొప్పర్తికి నీళ్లు తెచ్చే టెండర్లు పిలవడంతో పాటు చాలా వరకు పనులు పూర్తి అయ్యాయన్నారు. కూటమి ప్రభుత్వం వారి పత్రికల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నాయని మండి పడ్డారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.